సాక్షి
తెలుగు దినపత్రిక

**Friday, January 14th, 2011**

# ఫిబ్రవరి 1నుంచి జైన్ వర్సిటీ సీఎమ్ఎస్ ఫెస్టివల్

బెంగళూరు, న్యూస్‌లైన్ : జైన్ యూనివర్శిటీ వారు ఫిబ్రవరి 1 నుంచి 27 వరకు సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సీఎమ్ఎస్) ఫెస్టివల్ 2011ను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దినేశ్ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి 1న నగరంలోని నిమ్హాన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో త్రీసోల్డ్ పేరుతో మేనేజ్‌మెంట్ ఫెస్ట్, 2, 3వ తేదీలలో నిమ్హాన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో లస్యా సంస్కృతిక కార్యక్రమం, 4, 5 తేదీల్లో జయనగర జెఎస్ఎస్ ఆడిటోరియంలో అభినయ కార్యక్రమం, 20, 27 తేదీల్లో ప్రిసిపైస్ అనే అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనదలచిన వారు సీఎమ్ఎస్ డాట్ ఏసీ డాట్ ఇన్ అనే వెబ్‌సైట్‌ను లేదా 080- 43430200, 22353215 అనే నెంబర్లను సంప్రదించవచ్చని చెప్పారు.